
# నాకు నచ్చిన నా కథ



వేదగిరి రాంబాబు

ప్రతి మనిషి మనసులోనూ అట్టడుగు పొరలలోనయినా బాల్యం తాలూకు అనుభూతులు అణిగివుంటాయి. ఆ మనుషులు గాని, పరిస్థితులు గాని గుర్తుకు రాగానే అవన్నీ గుర్తుకొచ్చి గిలిగింతలు పెడతాయి.

కొందరి అనుభూతులు తియ్యనివైతే మరికొందరికి చేదు అనుభూతులు వుంటాయి. ఒకరి తియ్యటి అనుభూతి మరొకరికి చేదు అనుభూతి కావచ్చు.

చిన్నప్పటి ఆటలని మరచిపోకుండా అదే తన జీవితమని కలలుగనే యువతి, ఆ కలలని కల్లలుగా మరచిపోయిన యువకుడు మనస్తత్వాలచుట్టూ అల్లిన 'పెళ్ళికూతురు' కథ నా కథల్లో నాకు ఇష్టమైన కథ.

# పెళ్ళికూతురు

ఆ గుడి అంతా చాలా హడావుడిగా తయారైంది ఉదాల్లో! ఆడపెళ్ళివారు వచ్చేసి గుడిలో ఆ ఉదయమే ఏర్పాటుచేసిన పందిరంతా ఆక్రమించేశారు. అరుగులమీదా, కోనేటిదగ్గరా—ఎక్కడ చూసినా రంగురంగుల చీరలే! అప్పటి

వెంటనే అతను లేచి అంతకుముందే సిద్ధంగా వుంచుకున్న పసుపుదారం తన మెడలో కట్టేశాడు! ఆ తర్వాత ఎండిపోయిన చెట్ల ఆకుల్ని తలంబ్రాలుగా ఇద్దరూ ఒకరి నెత్తిన మరొకరు పోసుకున్నారు. తన పొట్టి లంగాకి, అతని నిక్కరుకీ ఓ కాడు ముడేసుకొని ఇద్దరూ తాము కూర్చున్న స్థలంచుట్టూ ప్రదక్షిణాలు చెయ్యసాగారు. ఆ సమయంలో తన చిటికెనవేలును పట్టుకోవడం కూడా మరచిపోలేదతను! ఆ తర్వాత అంత వెల్తురులోనూ అతను తనకి అరుంధతి నక్షత్రం చూపించాడు. కనిపించిందని తను తలూపింది....

ఆ పెళ్ళి ఉత్తుత్తి పెళ్ళని తనకి తెలిసినా నిజంగానే తన పెళ్ళి జరుగుతోందన్నట్లు భావన కలుగసాగింది!

"ఇప్పుడు మనిద్దరం మొగుడూ, పెళ్ళాం అయ్యాం కదూ!" అడిగాడీశ్వర్.

తనకి తెలీకుండానే విపరీతమైన సిగ్గేసింది. అప్పట్లో తనకి వివాహమంటే ఏంటో పూర్తిగా తెలీకపోయినా ఆ పవిత్రమైన బంధంలోని అనుభూతి కదిలించి వేసింది.

"ఏయ్! మాట్లాడవేం!" ఆప్యాయంగానే రెట్టించాడతను.

"మనం ఇలా చెయ్యడం తప్పు కదూ... "

"ఎలా?"

"ఇలాగే...." ఆ తర్వాత చెప్పలేకపోయింది తను. హఠాత్తుగా అతనంటే ఓ సరికొత్త ఆకర్షణ ప్రారంభమైంది తనలో.

"ఏయ్! అలా మూగదానిలా అయిపోయావేంటి! మాట్లాడవేం!" తనకి దగ్గరగా వచ్చి తాకుతూ అడిగాడతను.

అతని స్పర్శ తనలో వింత అనుభూతిని కలిగిస్తోంది!

తను నెమ్మదిగా తలెత్తి అతని కళ్ళల్లోకి చూసింది. తనవంకే చూస్తున్నాడతను. ఆ చూపుల్లో విద్యుత్ ప్రవహించినట్లయింది. సిగ్గుతో తల వాలిపోయింది. మధురస్మృతులు మనసుని కమ్మేయసాగాయ్...."

అతని కౌగిట్లో వలిగిపోతున్నప్పుడు కాని తిరిగి తనకి బాహ్యప్రపంచం గుర్తుకు రాలేదు. లేకపోతే ఆ కౌగిలి తమనెంత దూరం తీసుకెళ్ళేదో! అంతవరకూ కలగాపులగంగా వినబడుతున్న మంగళవాయిద్యాలు ఆగిపోయి తమని పూర్తి స్పృహలోకి తెచ్చాయ్.

"ఏయ్. వదులు...." అంది తను భయంగా వెనక్కి తోసేస్తూ.

ఈశ్వర్ కూడా భయపడిపోయాడు. చటుక్కున తనని వదిలేసి దూరంగా జరిగాడు.

